



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
శనివారం 5 జులై 2025 - పేజీలు 8

### పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న

# కూటమి ప్రభుత్వం

- పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు
- అల్లూరికి ఘన నివాళి
- సంక్షేమ ఎజెండాలపై సుదీర్ఘ చర్చ
- నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులపై మాట్లాడిన నేతలు
- మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సీఎం కృషి
- డ్వాక్రా గ్రూపుల నిధులపై దుర్వినియోగంపై వేడి వారి చర్చ





**గుంటూరు జిల్లా పరిషత్, మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శాసనసభ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు, శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాదు, శాసనసభ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, దూళిపాళ్ళ నరేంద్ర, జూలకంటి బ్రహ్మారెడ్డి, నక్కా ఆనంద బాబు, బాష్యం ప్రవీణ్, జీడీసీఎంఎస్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జనరావు , డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో జలవనరుల శాఖ, వ్యవసాయం , అనుబంధ శాఖలు, వైద్యారోగ్యశాఖ తదితర ఏజెండా అంశాలపై జరిగిన చర్చ సంధర్భంగా రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ

మిగతా 3వ పేజీలో









### ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన

# విప్లవ యోధుడు అల్లూరి

- అల్లూరి త్యాగాన్ని కొనియాడిన జిల్లా కలెక్టర్
- గుంటూరులో ఘనంగా అల్లూరి 128వ వర్ధంతి వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, అధికారులు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దేశ స్వాంతత్రం కోసం, ఆదివాసీల హక్కుల కొరకు పోరాడిన గొప్ప విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ కొనియాడారు. గురువారం స్థానిక నాజ్ సెంటర్ వద్ద అల్లూరి సీతారామరాజు 128 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియా వారితో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం , భారత స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు ను బంధించడానికి నగదు బహుమతి వంటి అనేక కుటిల ప్రయత్నాలు చేసిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది పోరాటం చేశారని , వీరిలో అల్లూరి సీతారామరాజు పాత్ర ప్రత్యేకమైనదన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని గిరిజన ప్రాంతాల్లో పాఠశాలను ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు ముందుకు రావాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం గిరిజన కుటుంబాలు విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్న దన్నారు. అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన స్ఫూర్తిని , గిరిజనుల హక్కుల కొరకు చేసిన త్యాగలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు

మిగతా 3వ పేజీలో

## నమ్మిన కోసం ప్రాణం ఇచ్చిన అల్లూరి



చేబ్రోలు ,మేజర్ న్యూస్ : నమ్మిన ప్రజల కోసం ప్రాణమిచ్చిన వీరుడు అల్లూరి సీతారామరాజు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఎంపీడీవో టి ఉహా రాణి అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు . ఆయన సమరానికి ప్రతిరూపం , విప్లవ నినాదానికి ఆయువు , బ్రిటీషర్ల పాలిట సింహస్వప్నం అయిన అల్లూరి తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు . అలాంటి దేశభక్తి గల మహనీయులను జయంతి వేడుకలను జరుపుకోవడం , వారి ఆశయాలను స్మరించుకోవటం మంచిదన్నారు. కార్యక్రమంలో ఏవో ఉమాదేవి , కార్యాలయ సిబ్బంది , పంచాయతీరాజ్ ఏఈ , పంచాయతీ కార్యదర్శి శరణు వేణుగోపాలరావు , ఎం సి ఓ ఎస్ బి ఎం , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు .

## అల్లూరి పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** అల్లూరి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి సదా స్మరణీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం నేటి తరం తెలుసుకోవాలన్నారు. గిరిజన ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించి వారితో కలిసి బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న ధీరుడు అల్లూరి అని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాదిపతులు, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని నిలుపుదలచేయాలి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** విద్యుత్ ఛార్జీలు , సర్ చార్జీల పెంపుపై రేపు పెదకూరపాడు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని మండల సిపిఐ కార్యదర్శి పఠాన్ నాగుల మీరా కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలను మోపటంపై తన ప్రియమిత్రుడు అదానికి సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని చేయటాన్ని రద్దు చేయాలని కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మిత్రుడైన అదానీకి మేలు చేసే స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై అజమాయిషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రజలపై విద్యుత్ చార్జీల పెంపుతో పాటు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన నరేంద్ర మోడీకీ అనుకూలంగా రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం జి హుజూర్ అనడంపై నాగులు మీరా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట ఇప్పటికే 15,485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడం జరిగిందని,గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. అదానీకు జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేస్తామని అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలు భారాలను ప్రజలపై మోపడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దకూరపాడు సిపిఐ కార్యదర్శి సిపిఐ నేలపాటి ఏసుబాబు మాట్లాడుతూ మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కొమ్మలపాటి శరత్, బైరపటం రామకృష్ణ, నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చేలా నగరంలో పరిశుభ్రత చేపట్టాలి

- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే ఆదేశం
- అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో ఈనెలాఖరు నాటికి ప్రజలు మెచ్చేలా పారిశుధ్యాన్ని అందించేందుకు నగర పరిధిలోని 3 నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవితో కలిసి, పశ్చిమ నియోజకవర్గంలో కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లతో పారిశుధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మన గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 57 ఎలక్షన్ వార్డ్స్ ని ఒక్కొక్క వార్డ్ ఒక్కొక్క శానిటరీ డివిజన్ గా చేస్తూ అక్కడ కావాల్సినటువంటి కార్మికులు, పుష్ కాట్స్, ట్రాక్టర్లు, ఇతర వస్తువుల కేటాయింపు చేసి, మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. మ్యాపింగ్ చేసే ప్రక్రియలో శాసన సభ్యులు, కార్పొరేటర్ల సూచనలు తీసుకుంటున్నామన్నారు. సమీక్షలో కొన్ని డివిజన్లలో కార్మికుల కొరత, డెప్యుటేషన్లు, సరిపడా పుష్ కాట్స్, వస్తువులు లేకపోవడం గుర్తించామని, వాటిని త్వరలోనే అందిస్తామని తెలిపారు. రానున్న నెల రోజుల కాలంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ని సిద్ధం చేసుకొని, నగరంలో ప్రతి ఇంటి గేటుకు ఆర్ఎఫ్ఐడి ట్యాగ్ లు ఏర్పాటు చేసి నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేసేలా ఏఐ టెక్నాలజీ ద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా కమర్షియల్ ఏజన్సీలకే వ్యర్ధాలు ఇవ్వాలని, అలా కాకుండా రోడ్ల, మీద డ్రైన్లలో వేస్తె చర్యలు తీసుకుంటామన్నారు. శాసన సభ్యులు మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని పర్యావరణహిత, పరిశుభ్ర నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం నగరంలో పారిశుధ్య సమస్య తీవ్రంగా కనిపిస్తుందని, ఈ నేపథ్యంలో కమిషనర్ నియోజ కవర్గాల వారీగా అధికారులు, డివిజన్ల కార్పొరేటర్లతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించడం జరిగిందన్నారు. ఉన్నత స్థాయిలో జరుగుతున్న నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో అమలు కాకపోవడం వలన ప్రజలు పారిశుధ్యం పట్ల సంతృప్తిగా లేరన్నారు. కార్పోరేటర్లు కూడా తమ డివిజన్ పరిధిలో నిరంతరం ప్రజలతో మమేకమై సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. డివిజన్ల వారీగా కార్మికుల, పారిశుధ్య నిర్వహణ పనిముట్ల కొరత కూడా గుర్తించామని, సదరు అవసరాలను తీరుస్తామని కమిషనర్ తెలిపారన్నారు. అలాగే కార్మికుల, కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ల పనితీరు మెరుగుపడాలని, అందుకు త్వరలో అందుబాటులోకి వచ్చే కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ విధానం దోహద పడుతుందన్నారు. కమర్షియల్, ఇంటింటి చెత్త సేకరణ వేరుగా చేస్తామని, మేజర్ డ్రైన్ల నిర్మాణం అవసరమైన ప్రాంతాలో చేస్తామని కమిషనర్ తెలిపినందున రానున్న నెల రోజుల్లో నియోజకవర్గంలో పారిశుధ్య పనుల్లో మార్పు ఉంటుందని భావిస్తున్నామన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో లక్ష మొక్కలు నాటే లక్ష్యంతో ఇప్పటికే ఆయా ప్రాంతాలను కూడా గుర్తించామన్నారు. ప్లాస్టిక్ నిషేదంపై కూడా జిఎంసి ప్రత్యేక ద్రుష్టి సారించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓల(ఇంచార్జి) సోమ శేఖర్, ఎస్ఎస్ లు ప్రసాద్, రాజేష్, కార్పోరేటర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# 8 నెలల క్రితం ఉద్యోగాలు కోల్పోయాం..!

- యాభై ఏళ్ల వయస్సులో మాకేంటీ కష్టం.
- పునర్నియామకం కోసం కన్నీటి పర్యంతం
- కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్న ఆరోగ్యసహాయకులు'

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నెల కాదు రెండు నెలలు కాదు.. ఏకంగా ఎనిమిదో నెలొచ్చినా కోల్పోయిన ఉద్యోగాలు తిరిగి రాక... అది కూడా ఇరవై రెండేళ్లు సర్వీస్ చేసి, యాభై ఏళ్ళు పైబడ్డ వయస్సులో.... ఏ ఉపాధీ దొరక్క, ఎలా బతకాలో తెలీక ఆకలితో అలమటిస్తున్న వెయ్యి కుటుంబాల దిక్కులేని దీనావస్థ స్థితి!వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు కోల్పోయిన ఆరోగ్య సహాయకుల అత్యంత దుర్భర పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ శుక్రవారం పత్రికల వారికి వివరించారు. ఉన్నా ఉద్యోగాలు కోల్పోయి ఎనిమిదో నెలొచ్చినా, కేవలం కూటమి ప్రభుత్వంపై నమ్మకం.. విశ్వాసంతోనే ఇన్ని నెలలు నుంచీ ఎదురుచూస్తున్నామన్నారు. మేమంతా వైద్య ఆరోగ్యశాఖలో ఆరోగ్యసహాయకులుగా ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న యాభై ఏళ్ళు దాటిన వాళ్ళమని, కోర్టు ఆదేశం పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు వెయ్యి మందిని ఒక్కసారిగా విధులు నుంచి తొలగించడంతో హఠాత్తుగా రోడ్డున పడిపోయామన్నారు. నెలలు గడుస్తున్నా నేటికీ విధుల్లోకి తీసుకోలేదు. కానీ, మెరిట్ లో వున్నా వారికి ఎటువంటి అన్యాయం జరగదని అంటున్న ఉన్నతాధికారుల మాటల ఊరటతో తప్పకుండా తమకు న్యాయం జరుగుతుందని ఎదురుచూపులే చూస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య పరంగా సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొవడం తమకు నిత్యకృత్యమేనని, ప్రపంచాన్నే గడగడలాడించిన కఠోర కరోనా ను సైతం ఎదుర్కొవడంలో ప్రాణాలకు తెగించే పనిచేసామని, విజయవాడ ఒక్కసారిగా ముంపుకు గురై మునిగిపోతుంటే యుద్ధ భూమిలో సైనికుల్లా ఎలాంటి అంటురోగాలు రాకుండా అహర్నిశలు శ్రమించామన్నారు. వరద లు, తుఫానులు వచ్చినప్పుడు మేము చేసే సేవలు అనంతమన్నారు. ఉద్యోగాలు కోల్పోయినా సేవే దైవంగా స్వచ్ఛంధ సేవ చెయ్యాలన్న తలంపుతో విశాఖపట్నంలో ప్రభుత్వం ఇటీవల చేపట్టిన అంతర్జాతీయ యోగ దినోత్సవ విజయం కోసం స్వచ్ఛంద్ధంగా సేవలందించామన్నారు.

**విధిలేక కొందరు న్యాయస్థానానికెళ్లినా**

ఉద్యోగాలు కోల్పోవడంతో తమ బ్రతుకులు ఏమైపోతాయోననే భయంతో కొందరు భారత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ప్రభుత్వం మంచి చేస్తుందంటే కేసును సైతం వాపస్ తీసుకోవడానికి కూడా వారు సిద్ధంగా వున్నారని ప్రసాద్ వెల్లడించారు. అయితే మెరిట్ లో వున్నా వారికి ఎలాంటి ఇబ్బంది లేదని, తప్పకుండా తిరిగి ఉద్యోగాలు ఇస్తామన్న అధికారుల మాటకు కట్టుబడే వారుండిపోయారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో దయార్ద్ర హృదయంతో ముందుకొచ్చి అందరికీ న్యాయం చేస్తానంటే, కోర్టులు లేవు, కేసులూ లేవని ,తమకు కావాల్సింది ఉద్యోగాలేనని వారు వేడుకుంటున్నారు. ముఖ్యంగా, వైద్య ఆరోగ్యశాఖలో గ్రామీణ స్థాయిలో కీలక భూమిక పోషించే ఆరోగ్య సహాయకులకు ఇప్పటికైనా ప్రభుత్వం కనికరించి త్వరితగతిన తిరిగి ఉద్యోగాలిచ్చి ఆకలితో అలమటిస్తున్న మరి కుటుంబాలను ఆదుకోవాలని వారు కన్నీళ్లతో అభ్యర్థిస్తున్నారు. చిరుద్యోగులమైన తాము ఉద్యోగాలను కోల్పోవడంతో కుటుంబాలు అన్ని విధాలుగా చిన్నాభిన్నమై రోడ్డున పడిపోయాయని వారు రోదిస్తున్నారు.

# ఘనంగా స్వర్గీయ వంగవీటి మోహనరంగా జయంతి...



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట కాపు సంఘం రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా పట్టణంలోని కోట సెంటర్ బరంపేట గుంటూరు రోడ్డు సాయి నగర్ పల్నాడు బస్టాండ్. సెంటర్లోనే. రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం వక్తలు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా బడుగు బలహీన వర్గాలకు కార్మిక కక్షకులకు వారి ప్రతినిధిగా సహాయ సహకారాలు అందించారని విజయవాడ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత వంగవీటి మోహనరంగా దేనని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షులు పోతుల శంకర్ అల్లం శెట్టి మోహన్ రావు రాయల శ్రీనివాసరావు రంగిశెట్టి రామకృష్ణ ఇతి రాజు రామ్మోహన్ బెల్లంకొండ నారాయణ బొబ్బిలి నాయుడు. తిరుపతిరావు ఢిల్లీ నాయుడు తిరుమల శెట్టి శీను అల్లా శీను జూపల్లి కోటేశ్వరరావు గాసి సాయి. నారదాసు వెంకటేశ్వర్లు నరహరి అచ్యుతు జక్కా వెంకటేశ్వర్లు చింతా మాధవరావు అచ్చుల శీను దామా శ్రీను క్రోసు రీ రవి ముళ్ళమూడి శీను కాసా కుమార్ మరియు రాధారంగా మిత్రమండలి అధ్యక్షుడు పోతంశెట్టి రామ బోన జయరాం అద్దెపల్లి ఆనంద్ బాబు కృష్ణం శెట్టి గోవిందరావు బెల్లంకొండ అనిల్ గుప్తా శ్రీకాంత్ నాగరాజు కృష్ణం శెట్టి సిద్దయ్య మహేష్ వేములయ్య గోపి అంకారావు. మిరియాల సుబ్బమ్మ మాధవి శ్రావణి మల్లేశ్వరి శ్రావణి పెద్ద ఎత్తున రంగా అభిమానులు కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.

# తొలి అడుగు.. ప్రగతికి ముందడుగు

- సుపరిపాలనతో ప్రతి ఇంటా సంతోషాలు
- సూపర్ సిక్స్ పథకాలు చెప్పినట్టే 90 శాతం అమలు
- తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్
- అడుగడుగునా ప్రజల నుంచి నీరాజనాలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నసీర్ కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు.. కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుంటూరులోని 53వ డివిజన్ లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎల్లప్పుడూ ప్రజల వెంట నడిచే నాయకుడు మరోసారి పండుగలా కదిలి రావడంతో ఆ ప్రాంత ప్రజలు పులకించిపోయారు. అక్కా.. బాగున్నారా ? నీళ్లు సమయానికి వస్తున్నాయా ? తల్లికి వందనం డబ్బులు పడ్డాయా ? అంటూ ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరిం చారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు తమకు కూడా పథకం అందిందని, పిల్లలను సంతోషంగా పాఠశాల లకు పంపిస్తున్నా మని తెలిపారు . ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబా టులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 200 మందికి రూ.2.50 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను పూర్తిగా అధిగమించి ప్రగతికి ముందడుగు వేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల దయారత్నం,కార్పొరేటర్ భారతి, గోళ్ళ ప్రభాకర్, గొట్టిపాటి బాబు, బాబురావు, గుడిపల్లి వాణి, కిషోర్, రమేష్, రసూల్, బాలాజీ, తిరుపతిరావు, శివయ్య,శ్యామ్, రవిశంకర్, మాల్యాద్రి, వెంకటేశ్వర్లు, ఖాజా ఖాన్, ఆరోగ్య రావు, మోషే, జయరావు, తదితరులు పాల్గొన్నారు.



## పీపీపీ.. పేద విద్యార్థుల నెత్తిన ప్రభుత్వ టోపీ!!

### వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్

### 7న నిరసన - వీసీకి వినతిపత్రం సమర్పణ

**గుంటూరు , మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే కుట్రలకు కూటమి ప్రభుత్వం తెరతీసిందని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ ఆరోపించారు. వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య పిలుపు మేరకు దీనికి నిరసన తెలియజేస్తూ సోమవారం విజయవాడలోని ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం అందజేయ నున్నట్లు ఆయన వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వినోద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే పన్నాగం పన్నారని విమర్శించారు. దీని వలన కొన్ని వేల మంది మెరిట్ విద్యార్థులకు ఎంబిబిఎస్ విద్య దూరమౌ తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు విఠల్, గంటి, రవి, జగదీష్, అజయ్ తాడికొండ, కోటి, అజయ్, అరుణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి

### కలెక్టరేట్లో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ వారి అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ కొనియాడారు. అల్లూరి జయంతి సందర్భంగా కలక్టరేట్‌లో శుక్రవారం ఆయన చిత్ర పటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, కలక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు వంగవీటి : తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వంగవీటి మోహన రంగా ప్రజా నాయకుడని, ఆయన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వంగవీటి రంగా జయంతి వేడుకలకు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు రంగా అని కొనియాడారు. యువత రాజకీయాల వైపు అడుగులు వేయడంతో రంగా పోరాటం దారి చూపిందని తెలిపారు. కాపు సామాజికవర్గ అభ్యున్నతి రంగా చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లో రంగా ప్రస్తానం ఒక గొప్ప అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పీ-4 గేమ్ ఛేంజర్.. పేదరికంపై విజయం సాధించబోతున్నాం

### సర్వీస్ సెక్టార్‌ను ప్రోత్సహిస్తాం - వీడియో కాన్ఫరెన్స్ లో సీఎంకు వివరించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** "పీ-4 గేమ్ ఛేంజర్ కానుంది. బంగారు కుటుంబాల (దిగువ మధ్య తరగతి కుటుంబాలు) జీవితాల్లో వెలుగులు నింపబోతోంది. దీని కోసం పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఇతర రంగాల్లోని మనసున్న మారాజులను గుర్తించాలి. తద్వారా పేదరికాన్ని జయించాలి " అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం రాత్రి సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీ-4, నియోజకవర్గాల అభివృద్ధి వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు చెప్పిన అంశాలను శ్రద్ధగా ఆలకించి, వాటిపై ఎమ్మెల్యే నసీర్ స్పందించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 17,500 బంగారు కుటుంబాలను గుర్తించామని వీరందరి జీవితాలను మార్చే విధంగా పీ-4ను రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమం దేశంలోనే ఒక గొప్ప మార్పునకు శ్రీకారం చుట్టబోతోందని స్పష్టం చేశారు. అనంతరం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ టీమ్ తో ఎమ్మెల్యే నసీర్ సమీక్ష నిర్వహించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఎలాంటి ప్లాన్ అమలు చేయాలనే అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విప్లవ యోధుడు అల్లూరి

(మొదటి పేజీ తరువాయి)

128వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నదన్నారు. ఆదివాసీల ప్రాణ, మాన రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. బ్రిటీష్ వారి గుండెల్లో వణుకు పుట్టించి యువకుల్లో ఉత్సాహం నింపిన అల్లూరి వారిని స్మరించు కోవడం, వారి బాటలో నడవడం మనందరి కర్తవ్యం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గిరిజన హక్కుల కోసం , వారి అభ్యున్నతి కోసం , గిరిజన పిల్లల చదువుల కోసం విదేశీ విద్య వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్న దన్నారు. ఆదివాసి గ్రామాల అభివృద్ధికి రోడ్లను నిర్మించే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదన్నారు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాబోయే తరాలు వారి స్ఫూర్తిని గుర్తుంచుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి, స్టెప్ సిఇఓ చంద్రముని, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పి. మురళి, జిల్లా టూరిజం అధికారి శ్రీరమ్య, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ సుభాని, కార్పొరేటర్లు, గిరిజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పంటలకు సాగు నీరు అందించే ఎత్తిపోతల పథకాల నిర్వహణపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి అవరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు లేకుండా వ్యవసాయ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బహుళార్ధకసార్ధక ప్రాజెక్టు అయిన బసకచర్ల ప్రాజెక్టు నిర్మాణం వలన భూములు కోల్పోతున్న ప్రజలు అందోళన చెందాల్సిన అవసరం లేదని మెరుగైన పునరావాస పథకం అందించి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ల కారణంగా మిరప ధరల్లో ఇబ్బందులు ఉన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని దృష్టికి తీసుకువెళ్ళి మిర్చి రైతులకు ఉత్తమ ధర అందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. అమరావతి మండలంలో డ్వాక్రా సంఘం నిధుల దుర్వినియోగం పాల్పడిన వారిపై విచారణ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణ దేవరాయులు మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కేంద్రప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పీఎం కిసాన్ నిధులు రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం రూ. 14,000 మొత్తం రూ.20,000 మూడు విడతల్లో అందించటం జరుగుతుందని, మొదటి విడత జులై నెలఖరులో అందిస్తారన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో అత్యధిక ఆదాయం అందించే పంటలు సాగు చేసేలా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యులు పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇతర రాష్ట్రాలలో సైతం వైద్యసేవలు ఉచితంగా పొందే వీలున్న అయిష్మాన్ భారత్ పథకంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని అయిష్మాన్ భారత్ పథకంలో వైద్యశాఖ అధికారలు నమోదు చేయాలన్నారు. పెదకూరపాడు మండలంలో గారాపాడు చెరువు పూడ్చివేసి అక్రమించటం పై, గారాపాడు పంచాయితీలో నిధుల దుర్వినియోగం పై జిల్లా పంచాయితీ అధికారి విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ కౌలు రైతులందరికీ బ్యాంకులు ద్వారా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నల్లబర్లి పొగాకు కొనుగోలు అవరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయిష్మాన్ భారత్ కార్డులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పంపిణీ జరిగేలా వైద్యారోగ్యశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ కౌలు రైతులందరికీ బ్యాంకులు పంటరుణాలు అందించాలన్నారు. శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు కృషి ఫలితంగా వరికపూడిశెలకు అటవీఅనుమతులు సైతం వచ్చాయని, ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాలు విక్రయాలు అరికట్టేందుకు వ్యవసాయశాఖ అధికారు నిరంతర పర్యవేక్షణతో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పంటలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిధులు మంజూరు చేస్తే నిర్వహణలో ఇబ్బందులు ఉండవన్నారు. మిరప, పత్తి పంటలలో గులాబి తెగులు నివారణకు వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపారులకు ఉన్న అర్డర్ల మేరకు రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని అనాధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారికి స్పష్టమైన ఆదేశాలు అందించామన్నారు. మాచర్ల శాసన సభ్యులు బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా రైతులు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏపీఎస్ఐడీసీ స్కీంలో పంటలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అధికలాభాలు వచ్చేలా స్థానిక వాతావరణ, భూసారానికి అనుగుణంగా తక్కువ ఖర్చుతో పంటలు సాగు చేసే విధానం పై రైతులకు ప్రత్యక్ష అవగాహన కోసం ప్రతి మండలంలో వ్యవసాయశాఖ అధికారులు పంట క్షేత్రాలను సాగు చేయాలన్నారు. గుండె, హార్ట్ స్ట్రోక్ వచ్చిన వారికి అత్యవసర పరిస్థితులలో అందించే ఇంజక్షన్లు, వెంటిలేటర్లు, ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. కృష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదును నాల్గవ స్థాయి సంఘం సభ్యునిగా ఎంపిక చేస్తూ సమావేశంలో ఎకగ్రీవంగా తీర్మానించారు. అదే విధంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల్లో అమోదించిన పనులకు సమావేశంలో ఏకగ్రీవంగా అమోదించారు. సమావేశంలో బాపట్ల డిఆర్ఓ గంగాధర్ గౌడ్ , జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, సిపిఓ శేషశ్రీ , జిల్లా ఉపాధి కల్పనాధికారి దుర్గాబాయి , పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , ఏడి మైనింగ్ చంద్రశేఖర్ , జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఉమ్మడి గుంటూరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## పల్నాటి సీమలో నిరంతర ప్రజాసేవకుడు,అభివృద్ధి ప్రధాత

# పల్నాడు జిల్లా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు





నరసరావుపేట మేజర్ న్యూస్: పల్నాడు అనగానే ముందుగా గుర్తొచ్చేది నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం నరసరావుపేట పార్లమెంట్ కు ఒక రాజకీయ విశిష్టత ఉంది. నలుగురు ముఖ్యమంత్రులు పార్లమెంట్ సభ్యులుగా ప్రతినిధ్యం వహించిన ప్రాంతం నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గనికి అభివృద్ధి ప్రధాతగా నిలిచి పల్నాడు ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తూ పల్నాడు రాజ్యంలో అభివృద్ధి ప్రధాత నిరంతర ప్రజాసేవకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్న వ్యక్తి మన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు వరుసగా రెండుసార్లు నరసరావుపేట పార్లమెంట్ నుంచి పోటీచేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించి నియోజకవర్గ సమస్యలను పార్లమెంట్ లో తన వాణిని వినిపించి పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించుకుంటూ నరసరావుపేట పార్లమెంట్ ను లావు. శ్రీకృష్ణదేవరాయలు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పవచ్చు. ప్రస్తుతం లావు. శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్ సభ్యులే కాకుండా టీడీపీ పార్లమెంటరీ నేతగా కూడా పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో లావు. శ్రీకృష్ణదేవరాయలుకు మంచి సానిహిత్య సంబంధాలు ఉండటంతో చంద్రబాబు నాయుడు లావు. శ్రీకృష్ణదేవరాయలును టీడీపీ పార్లమెంట్ అధ్యక్షునిగా నియమించడం జరిగింది. పల్నాడు ప్రాంతంలో ఎన్నో ఏళ్ళుగా ప్రజలు ఎదురుచూస్తున్న కొండమోడు బి పేరేచర్ల రహదారికి నిధులు మంజూరు చేయించిన ఘనత లావు. శ్రీకృష్ణదేవరాయలు కే దక్కుతుందని చెప్పవచ్చు. ఇటీవల రైతుల ఇబ్బందులను గమనించిన లావు. శ్రీకృష్ణదేవరాయలు మిర్చి రైతుల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరినట్లు తెలుస్తుంది. మొదటిసారి ఎంపీగా పనిచేసిన సమయంలో పల్నాడు ప్రజల చిరకాల వాంఛ అయిన వరికపూడిశాల ప్రాజెక్ట్ సంబంధించి అన్ని అనుమతులు లావు. శ్రీకృష్ణదేవరాయలు చొరవతోనే వచ్చాయని పల్నాడు ప్రజలు భావిస్తున్నారు. పల్నాడు ప్రాంతంలో విద్య శాతన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో మాచర్ల నియోజకవర్గంలోని తాళ్లపల్లి, నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల గ్రామలలో రెండు కేంద్రీయ విద్యసంస్థలను మంజూరు చేయించిన ఘనత లావు. శ్రీకృష్ణదేవరాయలు కే దక్కుతుందని చెప్పవచ్చు. రాజకీయ చతుర్యత గల నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గన్ని అభివృద్ధి వైపు పయనించడంలో ఇప్పటి వరకు పనిచేసిన పార్లమెంట్ సభ్యుల జాబితాలో లావు. ముందున్నారన్న విషయం అక్షరసత్యంగా చెప్పవచ్చు. అతి చిన్న వయస్సులోనే రెండు సార్లు పార్లమెంట్ కు ఎన్నికైన చరిత్ర లావు. శ్రీకృష్ణదేవరాయలు కే దక్కుతుంది. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గలలో ఏదైనా సమస్య ఉంటే సమస్యను పరిష్కరించడంలో లావు. శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేక శ్రద్ధ చూపుతారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్లమెంట్ పరిధిలో గల ప్రజా సమస్యలను పార్లమెంట్ లో గళం విప్పుతూ పల్నాడు ప్రజలలో మంచి స్థానం సంపాదించారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు

# జయంతి వేడుకలు



దుగ్గిరాల , మేజర్ న్యూస్ .విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు .మన్యం ప్రాంతంలో గిరిజనుల హక్కుల కోసం పోరాడి బ్రిటిష్ వారిని గడగడ లాడించి గిరిజనుల హక్కులను సాధించిన విప్లవ వీరుడు సీతారామరాజు అని పాల్గొన్న. పలువురు ప్రసంగించారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజలను చైతన్యవంతులను చేసిన దేశభక్తులు సీతారామరాజు స్ఫూర్తితో ముందుకు నడవా. న్నారు. కార్యక్రమంలో ఎంపిపి షేక్ జబీన్, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, సర్పంచ్ ఖుషి భాయ్ ,కార్యాలయ ఏఓ చంద్రమోహన్, పంచాయతి కార్యదర్శి కే .వివేకానంద ,చుండూరు ఉమామహేశ్వరరావు, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కొణిజేటి రోశయ్య

# 92వ జయంతి వేడుకలు



దుగ్గిరాల , మేజర్ న్యూస్ దుగ్గిరాల వాసవి సత్రం నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలను శుక్రవారం మహాసభ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు .కార్యక్రమానికి మండల అధ్యక్షులు అన్నవరపు సత్యనారాయణ ,మహాసభ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వరరావు ,బి .శ్రీనివాసరావు, సిహెచ్ .శివ ,చుండూరు లక్ష్మణ్ కుమార్ ,పద్మనాభం వెంకటేశ్వరరావు, రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత పసుపు రైతులకు

# న్యాయం చేయకపోతే ఉద్యమం తప్పదు



**తెనాలి, మేజర్ న్యూస్ :** అగ్ని బాధిత పసుపు రైతుల పరిహారం కోసం మంత్రి నారా లోకేష్ ని కలసిన తరువాత రైతులకు న్యాయం జరగకపోతే ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని పసుపు రైతుల సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యాలయంలో కన్వీనర్ వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు మాట్లాడుతూ 2024 జనవరి 19న దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం కారణంగా సుమారు లక్ష బస్తాలు కాలిపోవడంతో 100 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన చెందారు. గత సంవత్సరం అచ్చం నాయుడు సమక్షంలో విజయవాడ మార్క్ఫెడ్ ఆఫీసులో క్వింటాల్ కి 7000 రూపాయలు పరిహారం ఇవ్వాలని నిర్ణయం అమలు కాకపోవడం అన్నారు. తిరిగి జూన్ నెల 12వ తేదీన గుంటూరు వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కేంద్ర మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర రావు సమక్షంలో జూన్ నెలాఖరు లోపల రైతులకు స్లిప్పులు అందజేయటం జరుగుతుందని చెప్పిన హామీ కూడా అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. గతవారం రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చేసిన వాగ్దానం చేయాలని కోరుతూ తిరిగి ఆయనను కలసి ఆయన స్పందనను బట్టి రైతాంగం అభిప్రాయం మేరకు నిరాహార దీక్షలు చేయటం గాని లేదా ఓల్డ్ స్టోరేజీ ఆక్రమణకు విడిపోవడం జరుగుతుందని తెలిపారు. వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగిన ఈ17 నెలలు కాలవ్యవస్థలు ప్రజాప్రతి నిధులు అధికారులు చుట్టూ 13 సార్లు రైతాంగం కలవడం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు క్వింటాల్ 14000 ధరవునా కానీ కేవలం 7000 కి రైతులు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యత రైతాంగానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సీతారామరాజు జయంతి వేడుకలు

గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన తెగువను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రంగా జయంతి వేడుక



గుంటూరు,మేజర్ న్యూస్: దివంగత నేత వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా 56వ డివిజన్ కార్పొరేటర్ అయి శెట్టి కనకదుర్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ 7వ లైన్ రంగా విగ్రహనికి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమలో జనసేన పార్టీ నాయకులు మార్కెట్ శ్రీను, జనసేన పార్టీ నగర కార్యదర్శి చుండూరు రామకృష్ణ, 56వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పులిగడ్డ నాగేశ్వరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పర్చూరు రాము , రవికుమార్, జనసేన పార్టీ నాయకులు జగ్గా శేషగిరి, గ్రంధి శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

### పెదకాకాని శివాలయంలో

# దేవాదాయ శాఖ సమీక్ష సమావేశము



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము కళ్యాణమండపము నందు శుక్రవారము ఉదయం ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, ప్రాంతీయ సంయుక్త కమీషనర్, దేవాదాయ శాఖ, తిరుపతి వారిచే గుంటూరు, పల్నాడు జిల్లాల దేవస్థాన కార్యనిర్వహణాధికారులతో దేవదాయ శాఖ భూములపై సమీక్షా సమావేశము నిర్వహించినారు. ఈ సమావేశము నందు దేవస్థాన భూములకు సంబంధించి ప్రాపర్టీ రిజిష్టర్లు, రెవిన్యూ రికార్డులు వెబ్ ల్యాండ్ అడంగల్, వన్ బి నందు నమోదు, దేవస్థానముల సర్వీస్ ఇనామ్ భూమ-బి రిజిస్టర్ ఆర్ ఎస్ ఆర్ భూఆక్రమణల ఆర్ ఓ ఆర్ ప్రకారం ఆర్డీవోలకు అప్పీలు చేయుట, దేవస్థాన భూముల లీజు/లైసెన్స్ ఆమోదం ఉత్తర్వులు, ఇప్పటివరకు సెక్షన్ 83 కింద జారీ చేయబడిన తొలగింపు నోటీసులు, సామూహిక ఆక్రమణల స్థితి తదితర విషయములను రివ్యూ చేసి యున్నారు. ముఖ్యముగా దేవస్థానము ఆస్తులు కాపాడవలసిన భాద్యత కార్య నిర్వహణాధికారులదే అని ప్రాంతీయ సంయుక్త కమీషనర్, ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దిశానిర్దేశం చేసి యున్నారు. ఈ కార్యక్రమములో గుంటూరు జోన్ దేవాదాయ శాఖ ఉప కమీషనర్ కె. బి .శ్రీనివాసరావు, పెదకాకాని శివాలయము ఉప కమీషనర్ గోగినేని లీలా కుమార్, గుంటూరు జిల్లా సహాయ కమీషనర్ జి.మాధవి, పల్నాడు జిల్లా డిఇఓ అచ్యుత్, సహాయ కమీషనర్లు టి కె రెండు జిల్లాల కార్యనిర్వహణాధికారులు, మేనేజర్లు పాల్గొన్నారు.

### ఈనెల 6 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి

# విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు

### - ఆలయ కమిటీ సొసైటీ కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, వేణుగోపాల్




గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సొసైటీ వారి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా 6 వ తేదీ ఆదివారం స్వామివారికి విశేషాలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సొసైటీ చైర్మన్ కంచర్ల ఆంజనేయులు, అధ్యక్షులు ఎర్రంశెట్టి వేణుగోపాల్ తెలియజేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 6వ తేదీ ఉదయం ఐదు గంటలకు ప్రత్యేక దర్శనంతో పాటు విశేష పూలాలంకరణ పూజ కార్యక్రమాలు విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యురాలు గోలి ధనలక్ష్మి మాట్లాడుతూ గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పెద్ద గుడి నందు 6 వ తేదీ ఆదివారం నాడు దశావతార విగ్రహం మూర్తులకు లక్ష తులసీ దళాలతో పూజ కార్యక్రమం సందర్భంగా వేకువజామున 5:30 నిమిషాల నుండి స్వామివారికి వజ్ర కిరీట అలంకరణ, ఆవుపాలతో కూడిన పంచామృతాలను తీర్థముగా పేలాల పిండిని ప్రసాదముగా ఇవ్వబడుతుందని ఆమె పేర్కొన్నారు. తదుపరి ఉదయం 9:30 నిమిషములకు జ్యోతి ప్రజ్వలన, 10 గంటలనుండి దశావతార విగ్రహం మూర్తులకు లక్ష తులసీదళార్చన పూజా కార్యక్రమం,ఆలయ ఆడపడుచులు 200 మంది చేత విష్ణు పారాయణ జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి7 గంటల వరకు కోలాటం, 7 గంటల నుండి 10 గంటల వరకు అన్నమాచార్య కీర్తనలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును ధనలక్ష్మి తెలిపారు . కావున యావన్మంది భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకోవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ గజవెల్లి శివన్నారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆళ్ల శివారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మేశ్వర రావు, రత్న, శాంతి, అరుణ, ఆలయ అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### - సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్



నరసరావుపేట మేజర్ న్యూస్ :మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వ్యతిరేకించాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో సిఐటియు జిల్లా కోశాధికారి డి.శివ కుమారి అధ్యక్షతన సమ్మె జయప్రదంకై ఏర్పాటు చేసిన సదస్సులో ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కనీస వేతన చట్టం అమలు చేయాలని, కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్పు చేసే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతన చట్టంతో పాటు అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి అమలుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసిందన్నారు. కార్మికులు సుదీర్ఘ పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికవర్గ హక్కులను రద్దు చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కార్మిక వర్గ పోరాటాల ద్వారా మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్మిక చట్టాలకు సవరణ చేసి, కార్మిక సంఘాల నిర్వీర్యం చేసి కార్పోరేట్ శక్తులను దేశాన్ని అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగానే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చామన్నారు...



### దేశంలో అత్యధిక సార్లు

# బడ్జెట్ పెట్టిన నాయకులు డా.కొణిజేటి

సత్తెనపల్లి మేజర్ న్యూస్: దేశంలోనే అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రాజకీయ నాయకులు డా.కొణిజేటి రోశయ్య అని సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గా ఎదిగిన ఏకైక వ్యక్తి డా.కొణిజేటి రోశయ్య మున్సిపల్ మాజీ చైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాథం చెప్పారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న డా.కొణిజేటి రోశయ్య విగ్రహం వద్ద ఆయన 92 వ జయంతి సందర్భంగా విగ్రహానికి గజమాల, పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు మాట్లాడుతూ... నేటి యువత రాజకీయాల్లోకి రావాలని అనుకొనే వారికి రోశయ్య రాజకీయ, వ్యక్తిగత జీవితం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం పట్టణ ఆర్య వైశ్య, చలివేంద్ర, యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఏర్పాట్లను అన్నం బాల సుబ్రమణ్యం, దేవరపల్లి కాశీ చేయగా ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ గవర్నర్ రోశయ్య జయంతి వేడుకలు



తెనాలి, మేజర్ న్యూస్ : మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం ఆర్యవైశ్య సంఘాలు ఘనంగా నిర్వహించారు. రోశయ్య 92 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక బోసు రోడ్డు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలోని రోశయ్య కాంస్య విగ్రహానికి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సత్రం కమిటీ ఆధ్వర్యంలో తెనాలి పట్టణ ప్రముఖులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, జిల్లా నాయకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అందించిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు.

# నేడు సత్తెనపల్లిలో జాతీయ లోక్ అదాలత్



సత్తెనపల్లి మేజర్ న్యూస్: నేడు సత్తెనపల్లి మండల న్యాయసేవా కమిటి ఆధ్వర్యంలో అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని కక్ష దారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని రాజీ పడదాగు కేసుల్లో రాజీ చేసుకోవాలని న్యాయసేవాధికారి సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వి. విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఈ లోక్ ఆదాలత్ నందు సివిల్ తగాదాలు, బ్యాంకు కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు. చెక్కు బౌన్సె కేసులు, రెవెన్యు కేసులు మరియు ఫ్రీ- లిటిగేషన్ కేసులు పరిష్క రించ బడును. ప్రజలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఈ అవకాశమును వినియోగించుకొని కోర్టులలో పెండింగు ఉన్న కేసులను రాజీ చేసుకొన వలసినదిగా కోరారు.

# పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం

## - ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (మేజర్ న్యూస్): కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో పేద,మధ్యతరగతి,బడుగు, బలహీన వర్గాల కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి తద్వారా సేవలందించడం జరుగుతుందని పెదకూరపాడు శాసనసభ్యులు ప్రవీణ్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలో సుపరిపాలన పనితీరుపై జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించే లక్ష్యంగా మండలంలోని పెద్దకూరపాడు లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ధనవంతులకు అందుతున్న కార్పొరేట్ వైద్యాన్ని పేద బడుగులకు అందించే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రణాళికలు రూపుదిద్దారని తెలిపారు. సుపరిపాలనలో భాగంగా వైద్యానికి పెద్దపేట వేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నా వంతుగా నిరంతరం చర్యలు చేపట్టి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సుపరిపాలన ప్రచార కార్యక్రమంలో భాగంగా పెద్దకూరపాడు లోని ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మింపజేసిన భవనము మూతబడి ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం మౌలిక సదుపాయాల కోసం అవసరమైన నిధులు కేటాయించకపోవడం వలన భవనాలు ప్రారంభానికి నోచుకోలేదని ఆయన అన్నారు. నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించారు. భవనాన్ని పరిశీలించి అవసరమైన పనులు చేసేందుకు అయ్యే ఖర్చును ఏర్పాటు చేసేందుకు అధికారులను అంచనాలు తయారుచేసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, జిల్లా టిడిపి కార్యదర్శి అత్తిమల రమేష్, భాష్యం ఆంజనేయులు, బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, సూది రెడ్డి నరసింహారావు, నెల్లూరు మల్లికార్జునరావు, మక్కెన సాగరు, మల్లాట్ రఫీ, షేక్ ముంతాజ్,అజ్మల్ల, పాటిబండ్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం



గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్: అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మరుపురానిదని, స్వాంతంత్ర్యం పొందడానికి సాయుధపోరాటం ఒక్కటే మార్గమని నమ్మిన అల్లూరి తన పోరాటపటిమతో బ్రిటీష్ సైన్యాన్ని ఎదుర్కొన్నారని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ అల్లూరిలాంటి మహనీయుడు మన రాష్ట్రంలో జన్మించడం అందరికీ గర్వకారణంఅని ,అల్లూరి ఆశయ సాధనకోసం ప్రతిఒక్కరం పునరంకితమవుదాం అని చైర్ పర్సన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శ్రీ జ్యోతి బసు , డిప్యూటీ సీఈఓ సిహెచ్. కృష్ణ , అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ , జడ్పిటిసి గుల్జార్ బేగం , జడ్పిటిసి నర్రా సుబ్బయ్య , జడ్పిటిసి ఓబుల్ రెడ్డి, మరియు పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూచిపూడి మోహన్ రావు గారు, ఉషాదేవి జెడ్పీ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా

# రైళ్లలో పోలీసుల విస్తృత తనిఖీలు





పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ : గౌరవ రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఉత్తర్వులు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు భువనేశ్వర్ నుండీ నరసరావు పేట మీదుగా బెంగుళూరు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలులో స్థానిక, జి ఆర్ పి , ఆర్ పి ఎఫ్ మరియు ఈగల్ సెల్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. నరసరావు పేట నుండి వినుకొండ వరకు నిన్న రాత్రి అనగా ది.03.07.2025 వ తేదీ రన్నింగ్ ట్రైన్ లో సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా సోదాలు కొనసాగాయి డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా పోలీసులు రైళ్లలో తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో సుశిక్షణ పొందిన జాగిలం ద్వారా డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా తనిఖీ చెయ్యడం జరిగింది అనుమానితుల లగేజీలు, టాయిలెట్స్,బెర్త్ క్రింది భాగాలను లోతుగా తనిఖీ చేశారు యువతను మాదకద్రవ్యాల నుంచి రక్షించటం, రైల్వే మార్గం ద్వారా జరిగే మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు ఈ తనిఖీలలో పల్నాడు జిల్లా ఈగల్ సెల్ ఎస్.ఐ శామ్యూల్ రాజీవ్ , నరసరావు పేట ట్రాఫిక్ ఎస్సై వేణు జి ఆర్ పి ఎస్సై శ్రీను నాయక్ ఆర్పిఎఫ్ ఏఎస్ఐషేక్.సుభాని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార రంగంపై అవగాహన సదస్సు

## - డిప్యూటీ రిజిస్టర్ కె తిరుపతయ్య



నరసరావుపేట మేజర్ న్యూస్ :మారుతున్న కాలానుగుణంగా వేగంగా పరిణామం చెందుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అనుకూలంగా ఉండాలంటే విద్యార్థి దశ నుండే సహకార రంగంపై అవగాహనను పెంచుకోవాలని డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ కె. తిరుపతయ్య అన్నారు 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవ కార్యక్రమం 4 వ రోజు సందర్భంగా శంకర భారతిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పాఠశాలలో సహకార రంగంపై అవగాహన సదస్సును ది.లింగంగుంట్ల పి.ఎ.సి.ఎస్ వారు నిర్వహించగా పలువురు అధికారులు పాల్గొని విద్యార్థులకు సహకార రంగము పై విషయాలను వివరించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ప్రాధాన్యతసహకార సంస్థలు సమ్మిళిత మరియు స్థిరమైన అభివృద్ధి మార్గాల ద్వారా మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి అనే థీమ్ గురించివివరించారుఐక్యరాజ్యసమితి యొక్క హై లెవెల్ పొలిటికల్ ఫోరం ద్వారా ప్రపంచం మొత్తం లక్ష్యాలుగా ఉద్దేశించబడినటువంటి ప్రజా ఆరోగ్య, లింగ సమానత్వం, ఆర్థిక అభివృద్ధి, సముద్ర జీవనం మొదలైన విషయాలు సహకార రంగ ప్రాధాన్యత క్రమంలోకి వచ్చి సుస్థిర ప్రపంచాన్ని ఏర్పాటు చేయడానికి తోడ్పడుతున్నాయని ముఖ్య అతిథి తిరుపతయ్య వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సబ్ డివిజనల్ సహకార అధికారి స్వర్ణ చిన రామిరెడ్డి మాట్లాడుతూ నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే అవకాశాలు సహకార రంగంలోనే ఉన్నాయని వ్యవసాయం , పరపతిరంగం ,ఆరోగ్య సంరక్షణ, శక్తి రంగం ,విద్యారంగం లో కూడా సహకార వ్యవస్థ ప్రవేశించి మరింత అభివృద్ధి కి తోడ్పడుతుందని అన్నారు .గత సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్లో 121 జన ఔషధీ కేంద్రాలు ప్రారంభించబడ్డాయని ఇంకా పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ఫీలింగ్ కేంద్రాలు కోల్డ్ స్టోరేజీలు సహకార సంఘాల్లో ఏర్పాటు చేస్తున్నారని ఇది చాలా శుభ పరిణామం అని ఆయన అన్నారు. జిల్లాలో 4 పెట్రోల్ బంకులు ఒక కోల్డ్ స్టోరేజీ పూర్తయ్యాయని చెప్పారు. పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలు డాక్టర్ సుజాత మాట్లాడుతూ పదిమంది కలిసి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉంటూ కలిసి జీవిస్తూ ఆర్థికభివృద్ధి చెందేదే సహకార సంఘం అని ,ఈ సహకార సంఘం ద్వారానే ప్రజల యొక్క మౌలికమైన అవసరాలు తక్కువ వడ్డీతో రుణ సౌకర్యంతో తీరుతాయని వడ్డీ వ్యాపారుల బారి నుండి ప్రజలు రక్షించబడతారని వివరించారు. ఇంగ్లీషు ఉపాధ్యాయులు పమ్మి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు అత్యంత ఉపయోగారమైనది సహకార సంఘం అని రైతు లేనిదే రాజ్యం లేదని రైతు క్షేమం అయితే దేశంలో చామం ఉండదని రైతు అభ్యున్నతే సమాజాభినతని సమాజ అభ్యున్నతి అని వివరించారు. తన అనుభవంలో ఎంతోమంది సహకార సంఘాల రుణ సౌకర్యంతో ఉన్నత స్థానానికి ఎదిగారని అన్నారు ఈ కార్యక్రమంలో లింగంగుంట్ల పిఏసిఎస్ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ డి రవికుమార్ సీనియర్ ఇన్స్పెక్టర్, సెక్రటరీ ఎం రామాంజనేయులు, ఇక్కుర్రు సెక్రటరీకంటు .శ్రీనివాసరావు , రాంబాబు తదితరులు పాల్గొన్నారు....

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్: శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ మరమత్తుల కారణంగా ఉదయం 10గంటల నుంచి, మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ పరిధి డైక మెన్ నగర్, రహమత్ నగర్, నెహ్రూ నగర్, వేలూరు డొంక, గుర్రాలచావిడి, శారదా హైస్కూల్ రోడ్డు, పెదనందిపాడు రోడ్డు, చీరాల రోడ్డు. చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోని మానుకొండవారి పాలెం,మిట్టపాలెం, గొట్టిపాడు, దండమూడి, నాగభైరువారిపాలెం, గుదేవారిపాలెం, కుక్కపల్లివారి పాలెం,పసుమర్రు, బొప్పూడి, యడవల్లి లోని పరిశ్రమలకు ప్రాంతములకు సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దీంతో పాటు నాదెండ్ల మండల పరిధిలోని గణప వరం టూ కావూరు రోడ్డు, అవిసాయపాలెం, కనపర్రు, ఇర్లపాడు, ఎండుగుంపాలెం, బుక్కాపురం, రాజుగారిపాలెం, గుండ్లవారిపాలెం, మైనంపాడు, పైన తెలిపిన ప్రాంతం,గ్రామములో గృహ, వ్యవసాయ, వాణిజ్య, చిన్న, భారీ పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు మార్పును గమనించి సహకరించవలసినదిగా కోరారు.





# 75త్యాళ్లూరులో అన్నపూర్ణాదేవికి ఆషాఢం సారె

పెదకూరపాడు (మేజర్ న్యూస్): పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరులో వేంచేసియున్న శ్రీకాశీ అన్నపూర్ణదేవికి శుక్రవారం మహిళలు ఆషాఢం సారె సమర్పణ ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీవిఘ్నేశ్వర స్వామీ ఆలయం నుండి మేళతాళాలతో గ్రామ దేవుని వీధులనుండి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో 108 రకాల వంటకాలు,వస్త్రాలు,పసుపు కుంకుమ గాజులు,పూలు, పండ్లు, తాంబూలము, ముత్తైదు వాయనములను అన్నపూర్ణాదేవికి సమర్పించారు. ఆలయ అర్చకులు నుదురుపాటి హనుమంతరావుశర్మ, హరినాథ్ శర్మ,తారకనాథ్ శర్మ పూజ క్రతువు నిర్వహించారు. శ్రీ శివసాయి ట్రస్టు సభ్యులు పర్యవేక్షణలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు. ప్రతి ఏటా ఆషాఢమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం అమ్మవారికి సారె సమర్పణ నిర్వహించడం జరుగుతుంది అని మహిళలు తెలిపారు.

# పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ అని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ అన్నారు. వంగవీటి మోహనరంగ జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్య క్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కేబీ రోడ్డులోని వంగవీటి విగ్ర హానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా చరణ్‌తేజ మాట్లాడుతూ తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యే యంగా జీవించిన మహా నా యకుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. వంగవీటి మోహన రంగ ఒక కులానికి చెందినవారు కాదని, అందరి వారని ఆయన్ను స్మరించుకోవడం అందరి కర్తవ్యమన్నారు. రంగా పేద బడుగు బలహీన నాయ కులని, పేదల పట్ల సహృదయ భావంతో ఉంటూ.. ఎప్పుడు వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇచ్చేవారని గుర్తు చేశారు. పేదల పెన్నిధిగా వంగవీటి రంగా అందరి వాడని, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తిగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అందరి అభిమానం పొందిన నేతగా వంగవీటి రంగా గుర్తింపు పొందారన్నారు. రంగా ఒక వ్యక్తి కాదు అని, శక్తి. పేర్కొన్నారు. ఆయనకు అధికారం పట్ల ఆసక్తి లేదని, ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పమే ఆయన్ని రాజా కీయాల్లోకి నడిపించిందన్నారు. పేదల కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఆయన నూరేళ్ల జీవితాన్ని అంకితం చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, పాల్గొన్నారు.

# అవగాహనతోనే దోమల నిర్మూలన సాధ్యం




తెనాలి, మేజర్ న్యూస్ :దోమలు వాటి వల్ల వ్యాపించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన అవసరమని డాక్టర్ డి సుభాష్ రమాదేవి పేర్కొన్నారు. డెంగ్యూ నివారణ మాసోత్సవాలు పురస్కరించుకుని ఎన్ ఎస్ ఎస్ ఎం పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దోమల వల్ల వ్యాపించే వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ జ్వరము ఆర్బో వైరస్ వలన వస్తుందని, ఒకరి నుంచి ఒకరికి ఏడిస్ దోమ కాటు వలన వ్యాపిస్తుందని తెలిపారు. దోమలు వర్షపు నీరు, మంచినీటిలో పెరుగుతాయని, ఈ దోమలు పగటి సమయంలో కుడతాయని తెలిపారు. డెంగ్యూ వ్యాధిలో ముఖ్యంగా అధిక జ్వరము కనుగుడ్లు వెనుకనొప్పి,కండరాల నొప్పులు, ఒళ్ళునొప్పులు, శరీరంపై దద్దుర్లు ఉంటాయని అశ్రద్ధ చేస్తే ఈ డెంగ్యూ జ్వరము, డెంగ్యూ హేమరేజ్ జ్వరముగా మారి ముక్కు నుండి చిగుళ్ల మూత్రం నుండి రక్తము కారుట విరోచనం నలుపు మారుట వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈస్థితిలో కూడా అశ్రద్ధ చేస్తే రోగులు,డెంగ్యూ షాక్ సింద్రోమ్గా మారుతుందని, కనుక ప్రజలు ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే సమీపంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోగాని, తెనాలి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గాని సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోటమే గాక మందులను కూడా ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. ప్రారంభ దశలో డెంగ్యూ వ్యాధి ప్రమాదం కాదని అశ్రద్ధ చేస్తే మాత్రమే అది తీవ్ర స్థాయికి వెళుతుందని చెప్పారు. తెనాలి గ్రామీణ సబ్ యూనిట్ అధికారి మంగళ పున్నారెడ్డి మాట్లాడుతూ చెక్ క్లీన్ అండ్ కవర్ విధానం ద్వారా దోమలకు ఉత్పత్తిని తగ్గించవచ్చునని తెలిపారు. తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ తెనాలి పట్టణంలోని ఆరుపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా,డెంగ్యూ వంటి పరీక్షలు చేయుటకు అవసరమైన వసతులు ఉన్నాయని ప్రజలు ల్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రవౌళిమాట్లాడుతూ దోమల వలన మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా,మెదడువాపు వ్యాధులువస్తాయని, ప్రజలు వీటివలనఅప్రమత్తంగా ఉండాలనితెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులతో డెంగ్యూ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామీణసబ్ యూనిట్అధికారి వంగలపున్నారెడ్డి, మలేరియా సూపర్వైజర్ దాసరి శివనాగ మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ సంకాశరత్ బాబు, షేక్ నవీద్, ఏఎన్ఎంలు వీరంకిఅనిత,నీలా బేబీ,మాతంగిసుజాత, సిహెచ్ పూజ,ఆశా కార్యకర్తలు అనసూయ,మాలతి,సుమలత, ఝాన్సీ,తదితరులుపాల్గొన్నారు.

# టోనగర్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించండి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: ఆటోనగర్ లో గతంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్లాట్లు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, రోడ్లమరమ్మతులు చేపట్టి.. పిచ్చిచెట్లను తొలగించి.. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలని, అదనంగా 3.50 ఎకరాలు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీల ప్లాట్లు వారే వినియోగించుకునేలా చూడాలని పట్టణపరిధిలోని ఆటోనగర్ కార్మికులు, మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిని కోరారు. చిలకలూరిపేట ఆటోనగర్లో 318 ప్లాట్లకు డీడీలు కట్టిన స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, స్థానికేతరులకు ఇవ్వడంవల్ల సమస్యలు ఏర్పడతాయని కార్మికులు ప్రత్తిపాటికి తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గ్రీవెన్స్ నిర్వహించారు. ఆ సమయంలో స్థానికులతో పాటు, ఆటోనగర్ వర్కర్స్ ఆయనకు తమ సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. కార్మికులు చెప్పింది శ్రద్ధగా విన్న ప్రత్తిపాటి. సమస్యల పరిష్కారం దిశగా వెంటనే స్పందించారు. అప్పటికప్పుడే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ అభిషేక్ చక్రవర్తికి ఫోన్ చేసి మాట్లాడారు. కార్మికుల తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు తమకు పంపిస్తానని, వెంటనే తమరు వాటిపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి డైరెక్టర్ని కోరారు. ముఖ్యంగా స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, ఇతర ప్రాంతాలవారిని ఆటోనగర్ లోకి అనుమతించవద్దని, ఇప్పటికే ఎవరికైనా ప్లాట్లు కేటాయిస్తే వాటిని రద్దుచేయాలని ప్రత్తిపాటి అభిషేక్ చక్రవర్తికి సూచించారు. ఎమ్మెల్యే సూచనలపై స్పందించిన డైరెక్టర్. వీలైనంత త్వరగా సమస్యల్ని పరిష్కరించి కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. ఆటోనగర్ విస్తరణ కోసం అవసరమైతే అదనంగా భూమి సేకరించాలని ప్రత్తిపాటి స్థానిక ఎమ్మార్వోకు సూచించారు. ఆటోనగర్ సమస్యలపై ప్రత్తిపాటిని కలిసిన వారిలో సాంబశివరావు బుజ్జి మేస్త్రీ, కొండలు, నభీఖాన్. టింకర్ బాబు, ఏపీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ నరసింహారావు ఉన్నారు.

### చంద్రబాబు నాయకత్వం ప్రజలకు

# రాష్ట్రానికి శ్రీరామ రక్ష. ఉన్మాదులకు పెద్ద శిక్ష: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం.. చంద్రబాబు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు శ్రీరామరక్ష అయితే.. వైసీపీకి పెద్ద శిక్ష అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారి పాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. గుత్తావారిపాలెంలో రూ. 15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు.. డ్రైనేజ్లు, కారుచోలలో రూ. 25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్లు.. డ్రైనేజ్ల నిర్మాణం, గ్రామ సచివాలయం, ఆరోగ్యకేంద్రం మరమ్మతు పనులకు గ్రామస్తులతో కలిసి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి, అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. గత పాలకుల విధ్వంస, దుర్మార్గపాలన తాలూకా చేదు జ్ఞాపకాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందన్న ప్రత్తిపాటి, చంద్రబాబు నాయకత్వం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రజలు ఊహించని మేలు జరుగుతుందన్నారు. సంవత్సరంలో చేసిన మంచిని ప్రజలు గ్రహించాలని, జరగబోయే మంచిని స్వాగతించాలని ప్రత్తిపాటి సూచించారు. వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు ఆస్తులు.. భూములు కోల్పోయి రోడ్డునపడేవారని ప్రత్తిపాటి చెప్పారు. భూముల సర్వే గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్న ప్రత్తిపాటి.. గత పాలకులు చేసిన లోపభూయిష్ట సర్వేవల్లే సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు.

## డ్రైన్లు, రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కమిషనర్



**గుంటూరు నగర పాలకు సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా నిర్మాణం చేసే డ్రైన్లు, రోడ్ల నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ బృందావన్ గార్డెన్స్, పండరీపురం, విద్యా నగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ ల వారీగా పలు అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చామని, వాటిలో ప్రధానంగా డ్రైన్లు లెవల్స్ ఉండేలా నిర్మాణం సమయంలోనే ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్ల నిర్మాణం లేకుండా రోడ్ల ప్రతిపాదనలు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రతి ప్రాంతంలో సిసి రోడ్లు కాకుండా అక్కడి అవసరాలకు అనుగుణంగా తొలుత బిటి లేదా జిఎస్బి రోడ్లు నిర్మాణం చేయడంపై దృష్టి సారించాలన్నారు. పనులు జరిగే సమయంలోనే థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీల ద్వారా నాణ్యత పరీక్షలు చేయించాలని డిఈఈలకు స్పష్టం చేశారు. అనంతరం పారిశుధ్య పనులపై ప్రజారోగ్య అధికారులతో మాట్లాడుతూ ప్రజలు రోడ్ల మీద వ్యర్థాలు వేయకుండా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో బహుళ అంతస్తు లేదా ఇతర భవనాలు డ్రైన్లను కవర్ చేస్తూ రోడ్ల మీదకు ర్యాంప్ లు నిర్మాణం చేయకుండా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ ప్రసాద్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడిన నేత వంగవీటి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సామాజిక న్యాయం కోసం పోరాడిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ 18వ డివిజన్ ఆర్ అగ్రహారం ఎత్తు రోడ్ సెంటర్ లోని వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద ఆయన 78వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్‌చేసి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి రంగా అని, రంగా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని, కుల మతాలకు అతీతంగా పేదల పక్షాన పోరాడిన గొప్ప ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా అని తెలిపారు. వంగవీటి అంటేనే ఒక చరిత్ర అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉల్లి గోపాల్, మేళం సైదయ్య, కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, అడపా బాబు, అడపా శ్రీను, యిర్రి వాసు, శానం రమేష్, ముక్తం బాషా, చల్లా బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
మీ... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# హత్యా రాజకీయాలకు తావులేదు..!

- శవ రాజకీయాలకు ఆద్యులు వైకాపా వాళ్ళే..!
- ధ్వజమెత్తిన పొన్నూరు తెదేపా నాయకులు



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** యాదృచ్ఛికంగా ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన దాడికి రాజకీయరంగు పులిమి శవరాజకాలు చేస్తున్న వైకాపా నాయకులు వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని పొన్నూరు తెదేపా నాయకులు అన్నారు. శుక్రవారం. పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2019 వైసీపీ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మొట్టమొదటి రాజకీయ దాడి జరిగింది పొన్నూరు మండలంలోని మన్నవ గ్రామంలోనే అని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు అప్పటి ఏఎంసి వైస్ చైర్మన్, ప్రస్తుత ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావు ని వైకాపా గుండాలు మూడు బృందాలుగా ఏర్పడి పొలం వెళ్లి వస్తున్న బాబురావుని దారి కాచి హతమార్చడానికి పథకం రచించిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.వైకాపా గుండాల దాడిలో తీవ్రంగా గాయపడిన బాబురావు మృతి చెందాడని భావించి వెళ్ళిపోతే గ్రామస్తులు రక్షించి చికిత్సకు తరలించారు. వైకాపా మారణకాండపై ఫిర్యాదు చేస్తే బాధ్యతల్ని ముద్దాయిలుగా చూపి జైలు పాలు చేసిన ఘనత వైకాపా నాయకుల దేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో పోరాటాలు చేస్తే నెలన్నర తర్వాత మొక్కుబడిగా వైకాపా నాయకులను అరెస్టు చూపించారు. కానీ నిన్నటి దాడికి బాధ్యత వహిస్తూ నిందితు లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని పోలీసులకు సరెండర్ చేయడం జరిగింది. వ్యవసాయ పనులు ప్రారంభం అయిన నేపథ్యంలో మెకానిక్ షెడ్ వద్ద ట్రాక్టర్ పనిచేయు చుకుంటున్న మన్నవ నివాసుల ను అక్కడే ఉన్న వైకాపా నాయకుడు నాగమల్లే శ్వరరావు అతని అనుచరులు రెచ్చగొట్టే విధంగా దుర్భాష లాట్టమే కాకుండా దాడికి ప్రేరేపించే విధంగా వ్యవహరించడంతోనే యాదృచ్ఛి కంగా ఈ దాడి జరిగిందే తప్ప ప్రణాళికా పరంగా జరిగింది కాదని తెలియజేస్తు న్నామన్నారు. ఈ దాడిలో సంబంధం లేని వారిపై పోలీసులు కేసు నమోదు చేయడం సమైకతం కాదు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి లోబడే తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తుంది. మా చిత్తశుద్ధికి నిందితులను అప్పగింతే నిదర్శనం. మా నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారి పై అసత్య నేరారోపణలు చేస్తే సహించేదిలేదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.ఈ సమావేశంలో పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, పొన్నూరు పట్టణ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్ , బెనర్జీ, సముద్రాల ఆశీర్వాదం, మధు, తమనం రవి, గుంపుల విజయేంద్రరావు, సొపాటి వెంకట్రావు, నిమ్మగడ్డ ధర్మారావు, రాజు, చిల్కా రవి, సుబ్బారావు, సుశీల్రావు తదితరులు పాల్గొన్నారు

## నడికుడి- శ్రీకాళహస్తి కొత్త రైలు సేవలు ప్రారంభం

- ప్రారంభమైన కొత్త రైల్వే సేవలు
- నాందేడ్-తిరుపతి స్పెషల్ రైలు ప్రారంభం



**పల్నాడు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని చరిత్రాత్మక ప్రాంతం, ఇప్పుడు ఒక కొత్త రైల్వే అధ్యాయంతో ఉత్సాహంగా మారింది. నడికూడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ మార్గంలో తొలి ప్రయాణికుల రైలు సేవలు జులై 4, 2025 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ కొత్త రైలు మార్గం పల్నాడు జిల్లా ప్రజలకు, ముఖ్యంగా న్యూ పిడుగురాళ్ల ప్రాంతవాసులకు, ఒక చిరకాల కల నెరవేరిన సందర్భం. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పవిత్ర తిరుపతికి వెళ్ళే ఈ స్పెషల్ రైలు (నెంబర్ 07189/07190) వారానికి ఒకసారి నడవనుంది. ఈ రైలు నాందేడ్ నుంచి శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు బయలుదేరి, బాసర, నిజామాబాద్, చర్లపల్లి, నడికుడి, న్యూ పిడుగురాళ్ల, రొంపిచర్ల, వినుకొండ, మార్కాపురం, నంద్యాల, కడప మీదుగా శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, రైలు నెంబర్ 07190 తిరుపతి నుంచి శనివారం మధ్యాహ్నం 2:20 గంటలకు బయలుదేరి, ఆదివారం ఉదయం 9:30 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది.న్యూ పిడుగురాళ్ల రైల్వే స్టేషన్‌లో ఈ రైలు అర్ధరాత్రి 12:30 గంటల కు ఆగనుంది, ఇది స్థానిక ప్రయాణికులకు తిరుపతి యాత్రను మరింత సులభ తరం చేయనుంది. ఈ రైలులో స్లీపర్, 3ఏసీ, 2ఏసీ కోచ్‌లు అందు బాటు లో ఉండటం వల్ల అన్ని వర్గాల ప్రయాణి కులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం లభించనుంది. పల్నాడు ప్రజల్లో ఆనందం ఈ రైల్వే మార్గం గతంలో గూడ్స్ రైళ్ల కోసం మాత్రమే ఉపయోగించబడింది, కానీ ఇప్పుడు ప్రయాణికుల రైలు సేవల ప్రారంభంతో, పల్నాడు జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. న్యూ పిడుగురాళ్ల, వినుకొండ, రొంపిచర్ల వంటి ప్రాంతాల ప్రయాణికులు ఇప్పుడు తిరుపతి బాలాజీ దర్శనం కోసం సులభంగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త రైలు సేవలు ప్రారంభం కావడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది, ఎందుకంటే ఇది వారి ప్రయాణ సౌలభ్యాన్ని గణనీయంగా మెరుగుపర చనుంది.

**నడికూడి–శ్రీకాళహస్తి కి కొత్త రైల్వే లైన్**

నడికూడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ పల్నాడు జిల్లాకు ఒక ముఖ్యమైన అభివృద్ధి మైలురాయి. ఈ లైన్ పూర్తయిన తర్వాత గూడ్స్ ట్రయల్ రన్ విజయవంతంగా నడిచినప్పటికీ, ప్రయాణికుల రైలు సేవలు ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు. ఇప్పుడు, ఈ స్పెషల్ రైలు ప్రారంభంతో, ఈ మార్గం పూర్తి స్థాయిలో ప్రయాణికుల సేవలకు తెరతీయ నుంది. నాందేడ్–తిరుపతి స్పెషల్ రైలు పల్నాడు జిల్లా ప్రజలకు కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదు, ఇది వారి ఆధ్యాత్మిక యాత్రలను సులభతరం చేసే ఒకవరం. న్యూ పిడుగురాళ్ల, వినుకొండ, రొంపిచర్ల వంటి స్టేషన్లలో ఈ రైలు ఆగడం వల్ల స్థానిక ప్రయాణికులు తిరుపతి దర్శనం కోసం సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త రైలు సేవలు పల్నాడు జిల్లా ప్రజలకు మరింత అనుసంధానం, అభివృద్ధిని తీసుకొస్తాయని ఆశిద్దాం..

## సంస్కరణలతోనే సుపరిపాలన : ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో సంస్కరణలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు అడుగులు వేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం, మండాది గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు %-% ఇంటింటికి టీడీపీ కార్యక్రమం గురువారం రాత్రి పొద్దుపోయే వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ముందుగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.., కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో లక్షల కోట్ల నిధులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఆయన వివరించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన విధ్వంసకర పాలన నుంచి నేడు చంద్రబాబు వికాసం వైపు రాష్ట్ర ప్రగతిని తొలి అడుగు వేసేలా పాటుపడుతున్నారని ఆయన చెప్పారు. రాజధాని, పోలవరం పనులు పరుగులు పెడుతున్నాయని, మంత్రి లోకేష్ నేతృత్వంలో యువత ఉద్యోగ ఉపాధి లక్ష్యంగా లక్షల కోట్ల పెట్టుబడులతో నూతన పరిశ్రమలు, ఐటీ సంస్థల స్థాపన జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.